అర్జీలతోబాటు డాక్యుమెంట్స్ జతచేయాలి

కలెక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు ఇచ్చే వినతులతోపాటు, దానికి సంబంధించిన డాక్యుమెంట్స్‌ను కూడా జత చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సూచించారు. కొంతమంది కేవలం దరఖాస్తు మాత్రమే ఇస్తున్నారని, దీనికి సంబంధిత భూములకు సంబంధించిన ధృవపత్రాలను, పాస్ పుస్తకాలను, రసీదులు, ఇతర డాక్యుమెంట్ల నకళ్లను జత చేయాలని చెప్పారు. దీనివల్ల ఆయా అర్జీలను పరిష్కరించడం సులువు అవుతుందని సూచించారు. అలాగే రెవెన్యూకు సంబంధించిన చిన్నపాటి సమస్యనైనా అధికారుల దృష్టికి తీసుకురావచ్చునని చెప్పారు. సమస్యల పరిష్కారానికి ఇదొక చక్కని అవకాశమని, దీనిని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

45 రోజుల్లో భూ సమస్యలకు పరిష్కారం

రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

రెవెన్యూ సదస్సులను ప్రారంభించిన మంత్రి

సేవలన్నీ ఉచితం : కలెక్టర్ అంబేద్కర్

విశాలాంధ్ర-బొండపల్లి/విజయనగరం: రెవెన్యూ సదస్సుల ద్వారా 45 రోజుల్లో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. బొండపల్లి మండలం గొట్లాం గ్రామంలో రెవెన్యూ సదస్సులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలనుంచి అర్జీలను స్వీకరించారు. గ్రామసభ వద్ద ఏర్పాటు చేసిన అర్జీ నమోదు కౌంటర్, రెవెన్యూ రికార్డుల కౌంటర్, రెవెన్యూ శాశ్వత రికార్డుల కౌంటర్లను అంతకుముందు పరిశీలించారు. సదస్సులో ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని తాసిల్దార్ చదివి వినిపించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజలనుంచి వస్తున్న వినతుల్లో ఎక్కువ భాగం భూ సమస్యలేనని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన రీసర్వే ప్రక్రియలో పలు లోపాలు చోటుచేసుకున్నాయని, దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సరైన విధానం, మార్గదర్శకాలు లేకుండా, తగిన సమయం ఇవ్వకుండా హడావిడిగా సర్వే చేయిం చారని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న భూసమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ-గవర్నస్ విధానంలో వాట్సాప్ గవర్నస్ విధానాన్ని మంత్రి లోకేష్ రూపొంది స్తున్నారని, వాట్సాప్ ద్వారానే తమకు కావాల్సిన ధృవపత్రాలను, ఇతర సేవలను పౌరులు పొందవచ్చునని మంత్రి తెలిపారు. కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సులద్వారా ప్రభుత్వ సేవలన్నీ పూర్తిగా ఉచితంగా పొందవచ్చునని, ప్రజలు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పారు. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 70 శాతానికి పైగా అర్జీలు రెవెన్యూ సమస్యలపైనే వస్తున్నాయని తెలిపారు. జిల్లాలోని 968 రెవెన్యూ గ్రామాల్లో కూడా సదస్సులను నిర్వహిస్తామని చెప్పారు. వీలైనంత వరకు అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యతను ఇస్తున్నామని చెప్పారు. జేసీ ఎస్.సేతు మాధవన్ మాట్లాడుతూ, రోజుకో గ్రామం చొప్పన మొత్తం 33 రోజులపాటు సద స్సులను నిర్వహించేందుకు షెడ్యూల్‌ను రూపొందించామని తెలిపారు. ప్రతీ అర్జీకి రసీదును అందజేస్తామన్నారు. చిన్న సమస్యపైన కూడా అర్జీ అందజేయవచ్చునని చెప్పారు. సదస్సులు ముగిసిన 45 రోజుల్లోగా వచ్చిన వినతులను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ప్రమీలా గాంధీ, ఇన్‌ఛార్జి ఆర్‌డిఓ సుధారాణి, సర్వేశాఖ ఎడి రమణమూర్తి, తాసిల్దార్ డి.రాజేశ్వరావు, ఇతర రెవెన్యూ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కార్పొరేషన్‌లో రెవెన్యూ సదస్సును పరిశీలించిన కలెక్టర్

విజయనగరం కార్పొరేషన్ పరిధిలోని అయ్యన్నపేటలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వినతులను ఇవ్వడానికి వచ్చిన ప్రజల సమస్యలపై ఆరా తీశారు. వారి సమస్యలను విన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లి వెంటనే వారి సమస్యను పరిశీలించి రావాలని ఆర్ఐలను ఆదేశించారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి

భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్థంతి సందర్భంగా, అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్, ఇతర అధికారులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.నల్లనయ్య, సహాయ కమిషనర్ తిరుమలరావు, మైనారిటీ వెల్ఫేర్ అధికారి ఆర్ ఎస్ జాన్, తాసిల్దార్ కూర్మనాథ్, కార్పొరేషన్ ఎసిపి హరిబాబు, రమణమూర్తి, సర్వేయర్ సింహాచలం, గ్రూప్ టెంపుల్స్ ఈఓ కె.పద్మావతి, సబ్ రిజిస్ట్రార్ టి.రమేష్, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల ఆరోగ్యమే బాయిరెడ్డి ఫౌండేషన్ లక్ష్యం

ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి.

ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ళ.

విశాలాంధ్ర-వేపాద : నిరుపేదల ఆరోగ్యం దృశ్య గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండాలన్న ఆకాంక్షతో అనుభవజ్ఞులైన ప్రముఖ వైద్య బృందం బాయిరెడ్డి ఫౌండేషన్, ఫీనామ్,ఓమ్ని ఆర్కే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులుచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఆనందించదగ్గ విషయమని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి అన్నారు.మండలంలోని కొండగంగుపూడి గ్రామంలో గల గిరిజన ఆశ్రమ పాఠశాల సమీపంలో బాయిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆమె శుక్రవారం ప్రారంభించారు.గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యానికి అత్యుత్తమ సేవలను అందించే ఈ సదా అవకాశంను చుట్టుపక్కల గ్రామాల కుటుంబ సభ్యులు,



పిల్లలు పెద్దవారు అందరూ హాజరై ఆరోగ్య సేవలను పొందవచ్చని,ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని ఆరోగ్యం మెరుగుపరుచుకోవాలని తెలిపారు.సాధారణ ఆరోగ్య పరీక్షలు,కంటిపరీక్షలు, నోటి క్యాన్సర్,దంత పరీక్షలు నిర్వహించారని, ఉచిత మందుల పంపిణితో పాటు వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని వైద్య సేవలు కోసం వచ్చే పేదల కోసం రెండు ఆటోలు అందుబాటులో ఉంచి వైద్య శిబిరంకు తరలించారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన బోర్డ్ డైరెక్టర్, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి,మాజీ సర్పంచ్ చల్లా వెంకటరావు, జనసేన నాయకులు కొండలరావు, బూత్ ఇంచార్జ్ ముమ్ములూరి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అండర్ బ్రిడ్జి నిర్మించండి

విశాలాంధ్ర-చీపురుపల్లి : గరివిడిలో పాత రైల్వేగేటు ప్రాంతంలో అండర్ బ్రిడ్జి నిర్మించాలని గరివిడి పాత రైల్వేగేటు ప్రాంత వ్యాపారస్థులు, రామేశ్వరకోలనీ, బద్రిప్రసాద్ కోలనీ ప్రజలు విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జునను కోరారు. నాగార్జునను చీపురుపల్లిలోని ఆయన నివాసంలో శుక్రవారం ఆయా ప్రాంతాల ప్రజలు కలిసి సమస్యను విన్నవించారు. గరివిడి పాతరైల్వేగేటు ప్రాంతంలో వందలాది వ్యాపారస్థులు, సమీప ఇరవై గ్రామాల ప్రజలకు రైల్వేవంతెన వద్ద పూర్తిగా దారి మూసివేయడంతో ఆయా గ్రామాల ప్రజలు, స్థానిక వ్యాపారదుకాణాలకు రాకపోకలు చేసే ప్రజలకు అవస్థలు తప్పడంలేదు. అటువైపువారు ఇటువైపు వెల్లడానికి రోడ్డు వంతెన మీదుగా రాకపోకలు చేయడానికి అవస్థలు పడాల్సివస్తున్నది. కొద్దినెలల క్రితం వరకూ రైలుపట్టాలు దాటి వెళ్ళే మార్గం ఉండేది అయితే పట్టాలు దాటుతున్నప్పుడు ప్రమాదాలు జరుగు తాయని ఆ మార్గాన్ని కూడా గోడ నిర్మించి మూసివేశారు. ఇప్పుడు గరివిడి పాత రైల్వేగేటు ప్రాంతం రెండుగా చీలిపోయినట్టైంది. ఈ సమస్యకు అండర్ బ్రిడ్జి



నిర్మాణంతో పరిష్క రించాలని కోరారు. ఎవరైనా మరణించిన సమయంలో రామేశ్వ రకోలనీ దరి ఉన్న శ్మశాన వాటికకు మృతదేహాలను తీసుకువెళ్ళడానికి మార్గంలేకపోవడంతో వంతెనపైనుంచి అవతలవైపుకు వెళ్ళవలసి వస్తుంది. ఇక్కడి రైల్వేవంతెన వద్ద అండర్ బ్రిడ్జి చేపడితే స్థానిక ప్రజలకు,వివిధ ప్రాంతాల కళాశాలల విద్యార్థులకు, వ్యాపార వాణిజ్యాలు నిర్వహించికునే కుటుంబాలకు ఎంతో ఉపయోగకరం ఉంటుందని తమకు విన్నపించడమైంది.

మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-లక్కవరపుకోట: భారత రాజ్యాంగ నిర్మాత మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప వ్యక్తి ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేకపోతే భారతదేశానికి రాజ్యాంగమే లేదని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని విశాఖ-అరకు రోడ్డు మధ్యలో హాస్టల్ జంక్షన్ ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అట్టడుగున ఉన్న దళితులు , గిరిజనులు, వెనుకబడిన తరగతులు వారికి భారత రాజ్యాంగంలో ఎన్నో రకాల హక్కులు కల్పించా రని, మహిళలకు సమాన హక్కులు కల్పించారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లి వెంకట రమణమూర్తి, మాజీ జెడ్పిటిసి సభ్యులు కరెడ్ల ఈశ్వరరావు, గవర్ కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్ మల్లా రామకృష్ణ, బుద్ధ అప్పారావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు కొట్యా డ రాముడు, రాజేష్ , పోలిపల్లి దండే తదితరులు పాల్గొన్నారు.

జెడ్‌పిలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం : జిల్లా పరిషత్ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్అంబేద్కర్ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ చిన్న శ్రీను ముందుగా కార్యాలయ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ నాడు ఎంతో ఆలోచన చేసి సమాజంలో వ్యక్తుల హక్కులు, స్వేచ్ఛయుత జీవనంతోపాటు పలు రకాల చట్టాలను రాజ్యాంగం ద్వారా అమలులోకి తెచ్చారన్నారు. నేడు మనం ఇంత స్వేచ్ఛగా అన్ని కులాలు, మతాలు, వర్గాలు అన్నీ కలిసి జీవిస్తున్నామంటే అది అంబేద్కర్ చలవే నన్నారు. నేడు అనేక దేశాలలో సమస్యలు రావడానికి కారణం మనకున్నటువంటి రాజ్యాంగం లేకపోవడమేనన్నారు..

విద్య,వైద్యాన్ని ఈప్రభుత్వం నిర్వీర్యం ..

రాష్ట్రంలో విద్యా,వైద్యాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని చిన్న శ్రీను ఆరోపించారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పాఠశాలల్లో పర్యవేక్షణ లేకపోవడంతో పురుగులతో భోజనం పెడుతున్నారని అన్నారు. విద్యా వ్యవస్థను కుటుంఉపరుస్తున్నారన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రాథమిక హక్కులను ప్రభుత్వం అందజేయాలని, లేని యెడల తమ పార్టీ ఉద్యమభాట పడుతుందని, హక్కులను సాధించే వరకు వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జైహింద్‌కుమార్, పట్టణ వైసీపీ అధ్యక్షుడు ఆశపు వేణు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆలోచనల్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి

ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : భారత రాజ్యాంగ నిర్మాత ఆలోచనల్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే ప్రయత్నాలు జరగాలని రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు అన్నారు. భారతరత్న డా. బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని విజయనగరం లోని ఎస్టీ కమిషన్ ఛైర్మన్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం అంబేద్కర్ కు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డా.డి.వి.జి. శంకరరావు మాట్లాడుతూ ఇది రాజ్యాంగ దినోత్సవానికి అమృతోత్సవ సంవత్సరం అయినందున ఈ నెల 13,14 న పార్లమెంటులో రెండు రోజుల పాటు రాజ్యాంగం పై చర్చ జరగబోతుండడం ముదావహమని,లోతైన,అర్థవంతమైన చర్చ ద్వారా పార్లమెంటు దేశానికి దిశా నిర్దేశం చేయగలదని భావిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది,పలు గిరిజన సంఘాల నేతలు పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు అంబేద్కర్ : మాజీ ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి ఆధ్వర్యంలో నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు గారు అన్నారు. రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం బొబ్బిలి పట్టణంలో గల స్టేట్ బ్యాంకు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వైసిపి నాయకులతో కలిసి ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం ప్రతీ ఒక్కరికి ఆదర్శ ప్రాయమన్నారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా కన్వీనర్ శంబంగి వేణుగోపాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు సద్దుమణిగిన కోర్టు వివాదం

నేడు భీమసింగిలో సచివాలయ భవన సముదాయాలు ప్రారంభం

ప్రారంభాలు చేయనున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విశాలాంధ్ర-జామి: మండలంలోని భీమసింగిలో నిర్మించిన సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ భవనాలు ఎట్టకేలకు ప్రారంభోత్సవానికి సిద్ధమయ్యాయి. గతరెండేళ్ళ క్రితం ఈభవనాలు వైసీపీ హయాంలో నిర్మాణాలు పూర్తి చేసుకున్నా భీమసింగికి చెందిన సారిపల్లి నారాయణమూర్తి అనే వ్యక్తి హైకోర్టులో కేసు వేసారు. నిర్మాణాలు చేసిన స్థలమంతా ప్రభుత్వ పాఠశాలకు చెందినది అని ఇక్కడ అక్రమంగా నిర్మాణాలు చేసారని, ప్రారంభోత్సవాలను ఆపాలని కోరారు. దీంతో హైకోర్టు స్టే విదించింది. అదే సమయంలో నాటి విద్యాశాఖామంత్రిగా ఉన్న బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా ఈభవనాలు ప్రారంభం కావాల్సి ఉంది. కోర్టు ఆదేశాలతో నిర్మాణాలు పూర్తియిన భవనాలు ఆగిపోయాయిజ అనంతరం ఎవరూ పటి&ంచుకోకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయి. భవనాల్లోని ఫేన్లు, ఇతర విలువైన వస్తువులు దొంగలు పాలయ్యాయి. అయితే చివరకు ఈవిదాం ముగియడంతో ప్రారంభోత్సవానికి సిద్ధమయ్యాయి. గ్రామంలో సబ్ సెంటర్ స్థలాన్ని పాఠశాల అదనపు గదులకు కేటాయించడంతో హైకోర్టులో వేసిన కేసును ఉపసంహరించుకున్నారు.

మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు

భీమసింగిలో నిర్మించిన మూడు భవనాలను నేడు రాష్ట్ర ఎన్ఆర్ఐ వ్యవహారాలు, సెర్ప్, ఎంఎస్ఎంఇ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అందుకు తగిన విదంగా అధికారులు, స్థానిక నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈభవనాలు ప్రారంభం అయితే అన్ని రకాల శాఖల అధికారులకు వసతి సౌకర్యం కలుగుతుంది.

మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కారం

పార్వతీపరం జిల్లా రెండవ అదనపు జడ్జి దామోదర్ రావు

విశాలాంధ్ర-బొబ్బిలి : న్యాయ వాదులకు మధ్య వర్తిత్వం ద్వారా కేసులు పరిష్కారం కోసం ఎంత ఉపయోగకరం ఉంటుందని పార్వతీపురం రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్ దామోదర రావు అన్నారు. శుక్రవారం స్థానిక కోర్టు ప్రాంగణంలో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయవాదులకు మధ్యవర్తిత్వం కేసులు పరిష్కారం న్యాయ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ న్యాయ అవగాహన సదస్సుకు పార్వతీపురం అడిషనల్ జిల్లా జడ్జి దామోదర్ రావు ముఖ్యఅతిగా పాల్గొని న్యాయవాదులకు అవగాహన కల్పించారు. ఈ న్యాయ అవగాహన సదస్సులో స్థానిక న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పి మోహన్ మురళి కుమార్, సీనియర్ న్యాయవాది అమరాపు రామకృష్ణ, మంతిని సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత ప్లాస్టిక్ వస్తువులపై దాడులు



విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : నగరంలో నిషేధిత ప్లాస్టిక్ వస్తువులపై దాడులు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. విజయ నగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలమేరకు సచివాలయాల పరిధిలో ప్రతి దుకాణానికి వెళ్లిన కార్యదర్శులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. చిరు వ్యాపారుల నుండి కిరాణా షాపులు, టిఫిన్ దుకాణాలు వద్దకు వెళ్లి క్యారీ బ్యాగులు, నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను స్వాధీనం చేసుకోవడంతో పాటు అపరాధ రుసుములను విధిస్తున్నారు. ముఖ్యంగా ప్రజలలో ప్లాస్టిక్ వినియోగం పట్ల అవగాహన పెంచేందుకు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ నగరంలో చేపడుతున్న దాడుల వల్ల కొంతమేర ప్లాస్టిక్ వినియోగం తగ్గుముఖం పట్టిందని అన్నారు. అయినా గాని సంపూర్ణంగా ప్లాస్టిక్ నిషేధం అమలు అయ్యే విధంగా క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నామని చెప్పారు. పర్యావరణానికి విఘాతం కలిగించే ప్లాస్టిక్ వినియోగం వల్ల ప్రతి ఒక్కరు చైతన్యవంతులు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు

ఏపీ మార్కెట్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు

విశాలాంధ్ర-భోగాపురం: భూ సమస్యల పరిష్కారానికే రెవిన్యూ సదస్సు లు నిర్వహిస్తున్నామని ఏపీ మార్కెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు అన్నారు. శుక్రవారం మండలంలో శుక్రవారం కౌలువాడ గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరైయ్యారు.భూ సమస్యలపై కార్యాలయాలు చుట్టు తిరగకుండా నేరుగా రెవెన్యూ సదస్సుకు వచ్చి దరఖాస్తు చేసుకున్నట్లయితే సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.విమానాశ్రయ నిర్మాణంలో భూమిని కోల్పోయిన రైతుల గురించి మాట్లాడుతూ ఎయిర్పోర్టుకు పోగా మిగిలి ఉన్న భూమిని రెవెన్యూ అధికారులే సబ్ డివిజన్ చేసి ఆన్లైన్ చేసి రైతుకు అందించాలని సూచించారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఇచ్చిన ఇళ్ల పట్టాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కావలసి ఉందని ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. తాహసిల్దార్ సురేష్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో ఇచ్చిన ప్రతి ఫిర్యాదుకు రసీదు ఇవ్వడం జరుగుతుందని దాని ప్రకారం పి జి ఆర్ ఎస్ లో పొందుపరిచి నిర్దేశిత గడువులోగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. దీని నిమిత్తం ప్రభుత్వం నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని కావున ప్రజలు వినియోగించుకుని లబ్ధి పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కూటమి నాయకులు దాట్ల శ్రీనివాసరాజు, తాతారావు, కొండాపు కొత్తయ్య రెడ్డి,కొండాపు రమణ,రీసు రమణ, గ్రామస్తులు పాల్గొన్నారు

బాల్య వివాహాలువద్దు- చదువే ముద్దు ...

నారాయణ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మొయిద నారాయణరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: బాల్య వివాహాల వద్దు - చదువు ముద్దు అని పట్టణంలో గాజుల రేగ వద్ద ఉన్న నారాయణ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మొయిద నారాయణరావు అన్నారు. శుక్రవారం పాఠశాలలో బాల్య వివాహాలు వద్దు - చదువు ముద్దు" అన్న విషయంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా విద్యార్థులుచైల్డ్ హెల్ప్ లైన్ నెం. 1098 ని పలకలపై వ్రాసి ప్రదర్శించి బాల్యవివాహాలు వద్దు - చదువు ముద్దు' అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞను నిర్వహించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ మొయిద నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులంతా బాల్యవివాహాలకు దూరంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలి

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర-వేపాడ : గ్రామాల్లో రెవిన్యూకి సంబంధించి భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలని విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇంకూరి రఘురాజు అన్నారు.మండలంలో పాటూరు గ్రామంలో శుక్రవారం తహసిల్దార్ జే.రాములమ్మ, అధ్యక్షతన నిర్వహించిన రెవిన్యూ సదస్సుకి ఆయన హాజరైనారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ గ్రామాల్లో భూములకు సంబంధించి ఎన్నో ఏళ్లుగా ఉన్న భూ సమస్యలతో రైతులకు చాలా ఇబ్బందికరంగా మారాయని,దీనివలన నిజమైన రైతులు నానా అవస్థలు పడవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు.రెవిన్యూ సమస్యలకు సంబంధించి రికార్డుల్లో ఉన్న తప్పులని క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి రెవిన్యూ సిబ్బంది సరిదిద్దాలని సూచించారు.అలాగే ఎలాంటి భూ సమస్యలు ఉన్న ఈ రెవిన్యూ సదస్సులో పిర్యాదు చెయ్యొచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జడ్పీటీసీ సేనాపతి అప్పారావు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వర రావు,గ్రామ సర్పంచ్ కొట్యాడ రామలక్ష్మి, ఎంపీటీసీ ద్వారపూడి మంగమ్మ,మండల తహశీల్దార్ జే రాములమ్మ,డి.టి కే.సన్యాసినాయుడు.రెవిన్యూ ఇనస్పెక్టర్ రామలక్ష్మి, గ్రామ వీ.ఆర్.ఓ రెవిన్యూ సిబ్బంది,గ్రామ పెద్దలు,రైతులు పాల్గొన్నారు.

నేడే జిఎంఆర్ఐటి ని సందర్శించనున్న ఎల్&టి చైర్మన్ సుబ్రహ్మణ్యన్



విశాలాంధ్ర-రాజాం: ప్రముఖ పారిశ్రామికవేత్త ఎల్ & టి చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.ఎన్. సుబ్రహ్మణ్యన్ నేడు 7వ తేదీ శనివారం స్థానిక జిఎంఆర్ఐటి కి విచ్చేయనున్నట్లు ప్రిన్సిపాల్ డా. సి.ఎల్.వి.ఆర్. ఎస్.వి.ప్రసాద్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్య, ఆరోగ్యం, మరియు కార్పొరేట్ సామాజిక భాద్యత అంశాలపై జి.ఎం.ఆర్. వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రదర్శనలను, జి.ఎం.ఆర్.ఐ.టి విద్యార్థులు తయారు చేసిన వినూత్న ప్రాజెక్టులను సుబ్రహ్మణ్యన్ సందర్శించనున్నట్లు తెలిపారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో విద్యార్థుల నుద్దేశించి అయన ప్రసంగించనున్నారని, కార్యక్రమానికి జి.ఎం.ఆర్.గ్రూప్ చైర్మన్ గ్రంధి మల్లికార్జునరావు అధ్యక్షత వహించనున్నారని, కార్యక్రమంలో బిజినెస్ చైర్మన్ ట్రాన్స్పోర్టేషన్ & అర్బన్ ఇన్ఫ్రా బి.వి.ఎం.రావు, బిజినెస్ చైర్మన్ ఎయిర్పోర్ట్స్ జి.బి.ఎస్.రాజు, బిజినెస్ చైర్మన్-ఎనర్జీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్స్ బొమ్మిడాల శ్రీనివాస్, జి.ఎం.ఆర్.వి.ఎఫ్. సి.ఈ.ఓ డా.అశ్వని లొహానీ, జి.ఎం.ఆర్.వి.ఎఫ్. ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా. జె.గిరీష్, ఇతర అధికారులు, వివిధ విభాగాధి పతులు, తదితరులు పాల్గొంటారని డా. ప్రసాద్ తెలిపారు .

8న అండర్ -12 క్రికెట్ జట్టు ఎంపిక

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 8న అండర్-12 బాలుర క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి పి. సీతారామరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని విజ్జి క్రికెట్ మైదానంలో జరిగే ఎంపిక పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు 2012 సెప్టెంబర్ 1 తర్వాత జన్మించిన వారై ఉండాలని పేర్కొన్నారు. అలాగే పోటీలకు హాజరయ్యే వారు ఒరిజినల్ ఆధార్ కార్డ్, జన్మదిన ధ్రువపత్రం, మూడేళ్ల స్టడీ సర్టిఫికెట్స్, మూడేళ్ల మార్కుల జాబితా తీసుకొని రావాలన్నారు. ఎవరైనా నకిలీ ధ్రువపత్రాలు తీసుకొచ్చినట్లు తమ దృష్టికి వస్తే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎంపికలు నిర్వహించే రోజు ఉదయం 7.00 గంటలకు వైట్ డ్రెస్ సొంత కిట్టుతో హాజరు కావాలని కోరారు.

CHRIST COLLEGE OF EDUCATION
George town, Kottavalasa, Vizianagaram-535183

B.ED MANAGEMENT QUOTA AND SPOT ADMISSIONS NOTIFICATION

In terms of relevant Govt orders here with we are inviting applications for admissions in to two years B.Ed course for the academic year **2024-25** under 25% Management Quota and Spot admissions. Schedule as follows date of receiving applications from **8-12-2024** to **13-12-2024.**

Interested and eligible candidates may apply either in person or by post on or before **13-12-2024. 5** PM.

Contact: **9989030927** SD/ **PRINCIPAL**

JESUS THE SAVIOUR OF NATIONS (JETSON) COLLEGE OF EDUCATION
Christ center, Gangubudi, L.Kota, Vizianagaram-535183

B.ED MANAGEMENT QUOTA AND SPOT ADMISSIONS NOTIFICATION

In terms of relevant Govt orders here with we are in- viting applications for admissions in to two years B.Ed course for the academic year **2024-25** under 25% Management Quota and Spot admissions Schedule as follows date of receiving applications from **8-12-2024** to **13/12/2024**

Interested and eligible candidates may apply either in person or by post on or before **13-12-2024. 5** PM.

Contact: **9182006861** SD/ **PRINCIPAL**

JESUS DOGGA COLLEGE OF EDUCATION
ChurchRoad, Kottavalasa, Vizianagaram-535183

B.ED MANAGEMENT QUOTA AND SPOT ADMISSIONS NOTIFICATION

In terms of relevant Govt orders here with we are inviting applications for admissions in to two years B.Ed course for the academic year **2024-25** under 25% Man- agement Quota and Spot admissions Schedule as fol- lows date of receiving applications from **8-12-2024** to **13-12-24.**

Interested and eligible candidates may apply either in person or by post on or before **13-12-2024. 5** PM.

Contact: **9440252360** SD/ **PRINCIPAL**

ప్రకాశం పయణమైన విజయనగరం కబడ్డీ జట్లు

విశాలాంధ్ర విజయనగరం ఫోర్ట్: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఈ నెల 7 నుండి 10 వరకు ప్రకాశం జిల్లా సంతనూతలపాడు లో జరగబోయే కబడ్డీ పోటీలకు విజయనగరం జిల్లా జట్లు శుక్రవారం బయలుదేరారు. వీరికి కబడ్డీ సంఘ చైర్మన్ ఐవీపీ రాజు కర్రోతు నర్సింగ్ రావు చేతుల మీదుగా క్రీడా దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రభావతి ఆర్గనైజర్ సెక్రెటరీ లక్ష్మణరావు వ్యాయామ ఉపాధ్యాయులు హాజరయ్యారు.

మహిళా సంఘాల చేతికి డ్రోన్‌లు

: పొలాల్లో పురుగుల మందులు పిచికారీకి వినియోగం
: మహిళా సంఘాలలో చదువుకున్న వారికి ప్రాదాన్యత
: మండలానికి మూడు సంఘాలను ఎంపిక చేసిన అధికారులు
: ఎంపికైన మహిళలకు నమోడ్రోన్ దీదీ పథకంలో శిక్షణ

(విశాలాంధ్ర-విజయనగరం)

రాష్ట్రంలో రైతులకు ఇకపై మహిళా సంఘాల సహకారం అందనున్నాయి. ప్రస్తుతం రైతులు పొలాల్లో పురుగుల మందులు వంటివి పిచికారీ చేసేందుకు కూలీలను ఏర్పాటు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా రైతులే నేరుగా పొలాల్లో మందులు జల్లుకోవడంతో అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయి. రాష్ట్రంలో డ్వాక్రా సంఘాలలో దాదాపు 80శాతం వ్యవసాయ రంగానికి సంభందించిన మహిళలే ఉన్నారు. ఈనేపద్యంలో ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు డ్రోన్‌లపై శిక్షణ ఇచ్చి, అనంతరం వారి ఉపాధి నిమిత్తం, ఆర్థిక పరిస్థితి మెరుగు పర్చేందుకు డ్రోన్‌ల ద్వారా ఉపాధి కల్పించనుంది. వ్యవసాయ వ్యయాన్ని తగ్గించడం, కూలీలఅ సమస్యను అధిగమించడం, ఆధునిక వ్యవసాయ పద్దతులు, మహిళలకు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా అన్ని రంగాలలో ప్రాదాన్యత కల్పించేందుకు మహిళా సంఘాలకు ఈబాధ్యతలను అప్పగిస్తున్నారు. అందు కోసం కేంద్ర ప్రభుత్వం నమో డ్రోన్ ధీధీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈడ్రోన్‌ల ద్వారా పురుగుల మందులను, ద్రవరూపంలో ఉన్న ఎరువులును పంటలకు జల్లేందుకు అవసరమైన శిక్షణను మహిళా సంఘాలకు ఇవ్వనున్నారు. ఇవి పూర్తి కాగానే పొలాల్లో డ్వాక్రా మహిళలు డ్రోన్లతో తక్కువ సమయంలో, తక్కువ మొత్తానికి రైతులకు పూర్తి సహకారం అందించనున్నారు.

జిల్లాలో మహిళా సంఘాల ఎంపికలు ఇలా..

మన జిల్లాకు సంభందించి నమో ధీధీ పథకంలో భాగంగా మండలానికి మూడు గ్రూపులను ఎంపిక చేస్తున్నారు. విద్యావంతులుగా ఉన్న గ్రూపులను ఎంపిక చేస్తున్నారు. ఇప్పటికే అన్ని మండలాలనుంచి ఎంపిక చేసిన గ్రూపుల జాబితా డిఆర్‌డిఎకు చేరుకుంది. వీటిని రాష్ట్ర అధికారులకు ఇప్పటికే పంపించడం జరిగింది. ఎంపికైన గ్రూపులకు అందించే డ్రోన్ యూనిట్‌లకు సంభందించి మహిళలకు అందించే డ్రోన్ యూనిట్ ఖరీదు రూ.10లక్షలుగా ఉంది. వీటిలో మహిళలు 20శాతం చెల్లించాలి. మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం రాయితీపై చెల్లింపులు చేస్తుంది. ఎంపికైన మహిళలకు 15రోజుల పాటు జిల్లాలో శిక్షణ ఇస్తారు. అవసరమైతే వారి కుటుంబాలలో విద్యావంతులను సహాయకారులుగా తీసుకునే అవకాశం కూడా ఉంది. డ్రోన్లను ఏవిదంగా అమర్చాలి,రసాయనాలు కలిపిన పురుగుల మందులను ఏవిదంగా కలపాలి, డ్రోన్‌లన ఏవిగంగా ఆపరేట్ చేయాలనే విషయాలపై ముందుగా అవగాహన కల్పిస్తారు. చిన్న చిన్న సాంకేతిక మరమ్మత్తులపైనా శిక్షణ ఇస్తారు.

ప్రభుత్వ ఆమోదంకై నివేదించాం..

నమోడ్రోన్ దీదీ పథకంలో భాగంగా మహిళా సంఘాలకు డ్రోన్‌లను అందించేందుకు ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. అందుకు తగిన విదంగా జిల్లాలో ఎంపిక చేసిన సంఘాల జాబితాలను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయడం జరిగింది. మొదట విడతలో జిల్లాకు 8 యూనిట్లు కావాలని అధికారులను అడుగుతున్నాం. 4యూనిట్లు వరకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈపథకంలో భాగంగా వచ్చే యూనిట్లును మహిళా సంఘాలు వినియోగించుకుంటే ఆర్థికంగా ఎంతో ఉపయోగంతోపాటు రైతులకు సహాయ పడతారు.

– కళ్యాణ చక్రవర్తి, డిఆర్‌డిఎ పిడి,

అంబేద్కర్ వర్ధంతి సందర్బంగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర -విజయనగరం రూరల్: భారత రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఏపీజే అబ్దుల్ కలాం బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యూ లైఫ్ బ్లడ్ సెంటర్ నందు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సాహితీ ప్రవంతి కన్వీనర్ చీకటి దివాకర్ ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికీ అత్యున్నత రాజ్యాంగం అందించడంలో అంబేద్కర్ కృషి అనన్య సామాన్యమని, ప్రపంచంలో మరే రాజ్యాంగం ఇన్నేళ్లుగా ఆచరణలో లేవని అటువంటి రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మన ముందున్న కర్తవ్యం అని అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం రక్తదాతలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపకులు అబ్దుల్ రవూఫ్, జమ్ము బంగారం, జిల్లా గ్రంథాలయ సేవా సంఘం ఉపాధ్యక్షులు కె.దయానంద్, బ్లడ్ సెంటర్ నిర్వాహకులు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేద్దాం ...

దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడు అంబేద్కర్

జనసేన నేత గురాన అయ్యలు

విశాలాంధ్ర-విజయనగరం. అర్బన్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని జనసేన నేత గురాన అయ్యలు కొనియాడారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం తన కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వారి ఆశయాలను సాధించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళిగా పేర్కొన్నారు. డా.బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి వల్లే దేశానికి గొప్ప రాజ్యాంగం సమకూరిందన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జనసైనికులు పి.రవీంద్ర,ఎంటి రాజేష్ , మేడేపల్లి పవన్ కుమార్ , అడబాల వెంకటేష్ నాయుడు,పృథ్వీ భార్గవ్,నానీ,అభిలాష్ , సాయి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు : ఎంపీపీ సురేష్



వంగర : భారత రత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కరని ఎంపీపీ సురేష్ ముఖర్జీ కొనియాడారు.శుక్రవారం వంగరలో ఆయన తదితరులు అంబేద్కర్ 68 వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ విద్య,ఉద్యోగం, సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాలలో దళిత, పీడిత ప్రజలకు సమాన హక్కులు కల్పించి వారి జీవితాల్లో వెలుగు నింపిన అంబేద్కర్ సామాజిక విప్లవ కారుడని ఆయన అన్నారు. అంబేద్కర్‌ను యువత ఆదర్శంగా తీసుకొని మార్పు తీసుకురావాలని సూచించారు. దేశాభివృద్ధిలో అంబేద్కర్ పాత్ర విస్మరించలేనిదన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో మనందరం పయనించడమే ఆ మహనీయుడికి మనమిచ్చే అసలైన నివాళని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన తో వంగర సర్పంచ్,ఎంపీటీసీ ప్రతినిధి కె పారి నాయుడు, పలువురుదలిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను పాటించాలి : సోము రాంబాబు

విశాలాంధ్ర-విజయనగరం పోర్టు : బూర్జువా భూస్వామ్య ఆధిపత్య వ్యవస్థను మార్చాలి, సార్వజనీన హక్కులను కాపాడాలి, 'ఏకత్వంలో భిన్నత్వం - భిన్నత్వంలో ఏకత్వం'గా పరిగణించబడే లౌకిక భావాలను రక్షించాలి అని సోము రాంబాబు అన్నారు అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 'దేశానికి గానీ, జాతికి గానీ సంఖ్యాబలమొక్కటే చాలదు. వారు ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో,ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది' అంటాడు అంబేద్కర్. దీన్ని అలవర్చుకుంటూ తాత్కాలిక లాభసాటి స్వర్థాలకు లొంగకుండా వ్యవస్థీకృత సమస్యలను సైద్ధాంతిక అవగాహనతో శాశ్వత పరిష్కారం కోసం పాటుపడాలి. కార్మిక - కర్షక వర్గాలను ఏకం చేసి మద్దతును కూడగట్టకుని సమస్లను సాధించాలి. అప్పుడే 'సమీకరించు బోధించు పోరాడు' అన్నదే అంబేద్కర్ నినాదం అని మాట్లాడారు. కార్యక్రమానికి ముఖ్య నాయకులు జిల్లా ఉపాధ్యక్షురాలు కారు.గౌరి, బీఈఎం సీఈఎఫ్‌నాయకులు అంబ్కేదర్ అశోక్ మాష్టారు, నియోజకవర్గ అధ్యక్షులు అర్జి.పైడిరాజు, యమ్.రాము, తోట తిరుపతిరావు. జి.రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జామిలో బి.ఆర్.అంబేద్కర్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర-జామి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 68వవర్ధంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ ఇండియన్ మిషన్ జామి మండల కన్వీనర్ కాటపల్లి రామారావు ఆధ్వర్యంలో చింతాడ,లక్ష్మీపురం గ్రామాల్లో ఉన్నఅంబేద్కర్ విగ్రహాలకి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మండల కేంద్రమైన జామిలోని ఎస్సీ కాలనీలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత నాయకులు వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజ్యాంగశిల్పి, బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జామి గ్రామ సర్పంచ్ చిప్పాడ లక్ష్మి, దళిత నాయకులు ఇప్పాక రామచంద్రుడు,రామారావు, మహేష్,చిన్ని, ఈశ్వరరావు,నాగరాజు, అలమండ పైడిరాజు, ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతి నగరంలో అంబేద్కర్ విగ్రహానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి లక్ష్మి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి శ్రీనివాస్ ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా అధ్యక్షులు వి రామకృష్ణ జె ఆంధ్ర సమాచార హక్కు సంగం జిల్లా అధ్యక్షులు బి అప్పన్న జై భీమ్ భారత్ పార్టీ నాయకులు పి శంకర్రావు బి నాని బి దినేష్ బి నవీన్ లు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు అలాగే పురిటీ పంట గ్రామ సచివాలయ కార్యాలయ సిబ్బంది కార్మికులు నివాళులర్పించారు. అలాగే బంగారంపేట గ్రామంలో దళితవాడలో కూలీలు దళితులు అంబేద్కర్ కు నివాళులర్పించారు. అలాగే బంగారంపేటలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాజ్యాంగ రక్షణకు ప్రజలంతా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మిక సిబ్బంది, కార్మిక నాయకులు అప్పలరాజు. కృష్ణ. గోవిందా. కృష్ణ శర్మ. తదితరులు అలాగే టీ కృష్ణ కే రాము ఆర్ లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు వైసీపీ ఇంచార్జి డా. తలే.రాజేష్ నివాళులు

విశాలాంధ్ర-రాజాం: డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాజాం టౌన్ పార్టీ కార్యాలయం లో రాజాం నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఇంచార్జి డా. తలే.రాజేష్ అంబేద్కర్ చిత్తపటానికి పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మానవాళికి దిక్సూచి లాంటి వారని, భారత దేశాన్ని ప్రపంచ పఠంలో ఉన్నంత గా ఉంచడం లో వారి కృషి ఎనలేనిదని అన్నారు. వారు నవ సమాజానికి మరో గౌతమ బుద్ధుడు అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో రాజాం టౌన్, రూరల్ కన్వీనర్లు పాలవలస.శ్రీనివాస రావు, లావేటి.రాజగోపాల్ నాయుడు,పాలవలస.గోపీ, బాబు రావు, రామినాయుడు, వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వంగరలో అంబేద్కర్ కు ఘన నివాళులు

విశాలాంధ్ర-వంగర : మండల కేంద్రం వంగర లోడాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 68వ వర్ధంతి వేడుకలు ఘనంగానిర్వహించారు. శుక్రవారం నాడు దళిత బహుజన జేఏసీ ఉత్తరాంధ్ర అధ్యక్షుడు మజ్జి గణపతి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరంఈసందర్భంగాఆయన అంబేద్కర్ విగ్రహం వద్దనుండియే ప్రసంగించారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతీయుల గుండెల్లో చిరస్మరినియుడైన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. బడుగుబలహీనవర్గాలఅభివృద్ధి కోసం చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకొని ఆయన బాట లో ప్రతి ఒక్కరు నడచి ఉన్నత ఆశయాలు నెరవేర్చుటకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దళిత నేతలు, గంగులు, రాజు, మన్మధ రావు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఘన నివాళులు

విశాలాంధ్ర-బొబ్బిలి : బాబాసాహెబ్ భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా ఎస్బిఐ కూడలి లో వున్న అంబేద్కర్ విగ్రహం కు అంబేద్కర్ పోరాట సమితి నాయుకులు సోరు సాంబయ్య , మాల ఉద్యోగుల సంఘ సభ్యులు కౌలు చిరంజీవులు బొక్కెన రాము, దూసరి గోపాలం, యండ గోపాల్, బి.శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ సేవలను కొనియాడారు.

అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేద్దాం : సిఐ సతీష్ కుమార్

విశాలాంధ్ర-బొబ్బిలి: స్వాతంత్ర సమర యోధులు, భారత రత్న, రాజ్యాంగ రచనా శిల్పి డాక్టర్ బి అర్ అంబేద్కర్ ప్రపంచానికి ఆదర్శనీయుడని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కటకం సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం డాక్టర్ అంబెద్కర్ 68 వ వర్ధంతి నేపథ్యంలో సామాజిక సేవా సంస్థలు రోటరీ, కారుణ్య సంస్థల చైర్మన్ జె సి రాజు మరియు నేను సైతం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బొంగు సంతోష్ ఆధ్వర్యంలోస్థానిక ఎస్‌బిఐ వద్ద గల అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రోటరీ డిస్ట్రిక్ట్ చైర్మన్ జె సి రాజు మాట్లాడుతూ బిచదువు-సమీకరించు-పోరాడులి అనేది అంబెద్కర్ సిద్ధాంతామని ముందు ప్రతివారు మంచి విద్యావంతులు కావాలన్నారు.విద్య ద్వారా మాత్రమే ఉన్నతమైన స్థితికి చేరుకివచ్చని, చదువుకు పేదరికం ,కులం అడ్డుకాదని, చదవాలన్న నిబద్ధత, పట్టుదల ఉంటే చదువుకోవచ్చని ఆచరించి ,నిరూపించిన గొప్ప వ్యక్తి అంబెద్కర్ అన్నారు. ప్రతి యువత అంబెద్కర్ సిద్ధాంతాలను, ఆయన బోధనలను అనుసరించాలన్నారు. వీరితో పాటు రోటరీ సంస్థ కార్యనిర్వహణ కార్యదర్శి కనిమేరకల రామ కృష్ణ లు పాల్గొన్నారు.

అంబేద్కర్ గొప్ప సంఘసంస్కర్త : జేడ్పిటిసి అప్పారావు

విశాలాంధ్ర-వేపాడ: రాజ్యాంగాన్ని రచించి ప్రపంచానికే ఆదర్శవంతుడిగా గొప్ప సంఘసంస్కర్తగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలిచారని జెడ్పిటిసి శానాపతి అప్పారావు అన్నారు.మండల కేంద్రమైన వేపాడలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఏపీ దళితుకూలి రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రముఖ న్యాయవాది గాలి ఈశ్వరరావు,మండల మాల మహానాడు అధ్యక్షుడు దేబార్కి కిరణ్ సారథ్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా స్థానిక జడ్పిటిసి ఎస్ అప్పారావు, టిడిపి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దేబార్కి రవి, తాడి సూరిబాబు, రావాడ సన్యాసినాయుడు, మేలిపాక రమణ, వంటకు భాస్కర్,ఈగల అప్పారావు, చేలుకాని బంగారయ్య,వెలగాడ మరియదాసు, గుమ్మడి రామారావు,గాలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గరివిడిలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం

విశాలాంధ్ర-గరివిడి : మండలంలో గల భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గరివిడి వెటర్నరీ కాలేజీ ప్రొఫెసర్ వై. ఆర్. అంబేద్కర్ అధ్యక్షతన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గరివిడి ఎస్ఐ లోకేష్ బాబు ,వెటర్నరీ కాలేజీ ప్రొఫెసర్స్ ఎం. శ్రీను దేనా, కొండయ్య, ప్రసాద్ రావు, సతీష్, దీక్షత గరివిడి మండలం దళిత నాయకులు టోంపల. సంజీవరావు, పి. చంద్రరావు, బూర. సూర్యనారాయణ, బి. పోలీస్ మిగతా దళిత నాయకులు పాల్గొన్నారు.

మెంటాడలో అంబేద్కర్ 69వ వర్ధంతి

విశాలాంధ్ర-మెంటాడ: భారత రాజ్యాంగ రూపకర్త దళిత కిరణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి మండలంలో పెద్ద చామలాపల్లి గ్రామంలో సర్పంచ్ బాయి అప్పారావు ఆధ్వర్యంలో దళిత సంఘాల నాయకుడు వడ్డీ చిన్నారావు అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారావు మాట్లాడుతూ అనగారిన దళిత కుటుంబంలో జన్మించి మేధావుల జాబితాలో మొదట స్థానమున నిలబడి భారత రాజ్యాంగ సృష్టికర్త ప్రపంచ మేధావి కుల మత జాతి విభేదాలు లేకుండా సమానత్వం కొరకు పోరాడిన ఏకైక వ్యక్తని మహానుభావుడని ఆయనను కొనియాడారు. అనంతరం పేద నిరుపేదలకు దుప్పట్లను చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రజా సంఘ నాయకులు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు వైసీపీ, జనసేన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల నివాళులు



విశాలాంధ్ర-చీపురుపల్లి : డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చీపురువల్లి పట్టణంలో చీపురువల్లి పంచాయతీ వైస్సార్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళ గిరి సుధారాణి, ఎంపీపీ ప్రతినిధి ఇప్పిలి అనంతం, జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మాజీ జడ్పీటీసీ మీసాల వరహాల నాయుడు ఘనంగా నివాళులర్పించారు, అలాగే చీపురుపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీనివాసరావు. సామాజిక ఉద్యమ వేదిక కన్వీనర్ గంట అప్పారావు పలువురు తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు తదితరులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన నివాళులర్పించారు ,ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి కోరుకొండ దాలయ్య, అద్దురి కృష్ణ,గవిడి సురేష్, రౌతు కనకరాజు, పొంద్రంకి వాసు, ఇప్పిలి తిరుమల, వార్డ్ మెంబర్స్ కంచుపల్లి అశోక్, రౌతు పైడిరాజు, మజ్జి శంకర్, మీసాల సాయి, బూరాడమహేష్, తలచిట్ల రాము, శేఖర్ గుప్తా,కర్రోతు ప్రసాద్,పోలయ్య, కన్నయ్య ,పేకాపు ప్రసాద్, వెంకీ, తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతి నగరంలోని అంబేద్కర్ విగ్రహం కు జడ్పిటిసి గార తవుదు ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ దేశాల్లో భారతదేశానికి ఎనలేని గౌరవ ప్రతిష్టలు తీసుకువచ్చారని వాపోయారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బూడి వెంకటరావు కరణం ఆదినారాయణ రేగ సురేష్ కర్రి రాము నాయుడు తదితరులు పాల్గొన్నార

అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణకు పోరాడదాం: ఐద్వా

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా 46 వ డివిజన్ లో ఐద్వా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం నుద్దేశించి ఐద్వా జిల్లా కార్యదర్శి వి రమణమ్మ మాట్లాడుతూ రాజ్యాంగంలో మహిళలకి కల్పించిన హక్కులు రోజు రోజుకీ పాలకులు హరిస్తున్నారని. మరో వైపు మనువాద రాజ్యాంగం అమలులోకి తెచ్చేందుకు మతోన్మాద వాదులు కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. లౌకిక తత్వం, సమానత్వం, కోసం అంబేద్కర్ విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తి తో మహిళలకి చట్ట సభల్లో 33శాతం రిజర్వేషన్లు కై ఉద్యమిస్తామన్నారు. ఈ క్రమంలో ఐద్వా జిల్లాసహాయ కార్యదర్శి పుణ్యవతి, నగర నాయకులు రామలక్ష్మి తది తరులు పాల్గొన్నారు. ..

పోలీసుశాఖలో హోంగార్డు సేవలు క్రియాశీలకం

జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) పి.సౌమ్యలత

పోలీసు పరేడ్ గ్రౌండులో ఘనంగా 62వ హోంగార్డ్సు ఆవిర్భావన దినోత్సవ వేడుకలు



విశాలాంధ్ర-విజయనగరం టౌన్: 62వ హెరీంగార్డ్స్ ఆవిర్భావన దినోత్సవం పోలీసు పరేడ్ గ్రౌండులో డిసెంబరు 6న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత ముఖ్య అతిథిగా, ఆర్మ్ డ్ రిజర్వు అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు విశిష్ట అతిధులు హాజరై, హెూంగార్డ్సు నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత మాట్లాడుతూ - పోలీసు వ్యవస్థలో హెూంగార్డ్సు ఒక భాగమై పోలీసులు నిర్వహించే అన్ని రకాల విధులును హెూంగార్డ్సు నిర్వహిస్తూ, క్రియాశీలంగా మారారన్నారు. పోలీసులు నిర్వహించే అన్ని రకాల బందోబస్తులు, ముఖ్య వ్యక్తుల భద్రత, శాంతిభద్రతలు, ట్రాఫిక్, వివిధ విభాగాల్లో హెూంగార్డులు సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. పోలీసు ఉద్యోగుల వలే హెూంగార్డు కూడా సాంకేతిక పరిజ్ఞానంను పెంపొందించుకొని, కంప్యూటరు ఆపరేటర్లగా, డ్రైవర్లుగా పని చేస్తున్నారన్నారు. హెంగార్డులు నీతి, నిజాయితీ, అంకితభావంతో పని చేసి జిల్లా పోలీసుశాఖకు మంచి పేరును తీసుకొని రావాలని, తద్వారా రాష్ట్ర పోలీసుశాఖకు కూడా మంచి కీర్తిని తీసుకొని వచ్చే విధంగా పని చేయాలన్నారు. హెూంగార్డ్సు సంక్షేమానికి జిల్లా ఎస్పీ కట్టుబడి ఉన్నారని, ఏ అవసరం వచ్చిన తమ దృష్టికి తీసుకొని వస్తే, వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడతావన్నారు. హెూంగార్డ్సు సంక్షేమంలో భాగంగా కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఏర్పాటు చేసుకున్నామని, సర్వీసులో ఉంటూ ప్రమాద లేదా అనారోగ్య కారణాలతో మృతి చెందిన హెూంగార్డ్సు కుటుంబాలను, ఉద్యోగ విరమణ చేసిన వారిని ఆర్థికంగా ఆదుకొనేందుకు "చేయూత"ను అందిస్తున్నామన్నారు. రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వహించి, ప్రజలకు సహాయకారిగా మెలగాలని హెూంగార్డులకు పిలుపునిచ్చారు. ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ - పోలీసులతో సమానంగా అన్ని రకాల విధులను హెూంగార్డ్సు నిర్వహిస్తూ, జిల్లా పోలీసుశాఖను రాష్ట్రంలోనే ఉత్తమంగా నిలిపారని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో పని చేయాలని, ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు జిల్లాలో తలెత్తకుండా ప్రతీ ఒక్కరూ సమర్ధవంతంగా పని చేయాలన్నారు. హెూంగార్డ్సు సంక్షేమానికి జిల్లా ఎస్పీ చొరవ తీసుకొనే విధంగా తమవంతు కృషి చేస్తామన్నారు. విధి నిర్వహణ నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్ళి పని చేయాల్సి వచ్చినపుడు ఒక మంచి అవకాశం లభించిందన్న నూతనోత్సహంతో పని చేయాలన్నారు. అలా పని చేయడం వలన మనలో నిరాశ, నిస్పృహలు చోటు చేసుకోవని, విధులను మరింత ఉత్సాహంగా, నైపుణ్యంతో, సమర్ధవంతంగా నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం, విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన హెూంగార్డుకు, నీట్ టర్నవుట్, పరేడ్ నిర్వహణలో ప్రతిభ కనబర్చిన హెూంగార్డుకు అదనపు ఎస్పీ పి. సౌమ్యలత బహుమతులను ప్రధానం చేసారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో ప్రత్యేకంగా రూపొందించిన ఫోటో గుర్తింపు కార్డులను హెూంగార్డ్సుకు అదనపు ఎస్పీ ప్రధానం చేసారు. ఇటీవల మరణించిన హెూంగార్డు కుటుంబాలకు కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ తరువున రూ.3000/- చెక్‌లను హెూంగార్డు కుటుంబాలకు అదనపు ఎస్పీ సౌమ్యలత అందజేసారు. హెూంగార్డ్సు పరేడ్ గ్రౌండ్ లో కవాతు నిర్వహించగా, పరేడ్ కమాండరుగా ఎం.శివ సంతోష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా కె.ఆర్.కె. రాజు వ్యవహరించారు. హెూంగార్డ్సు ఆవిర్భావ దినోత్సవంకు సూచికగా శాంతి కపోతాలను అదనపు ఎస్పీలు సౌమ్యలత, నాగేశ్వరరావులు ఎగురవేసారు. హెూంగార్డ్సు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని పోలీసు కార్యాలయం వద్ద అదనపు ఎస్పీపి.సౌమ్యలత పచ్చ జెండాను ఊపి, ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీని పోలీసు కార్యాలయం నుండి దిశ పోలీసు స్టేషనువరకు నిర్వహించి, మానవ హారంగా ఏర్పడి, హెూంగార్డ్సు విధులు, సేవలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, డిఎస్పీలు ఎం.శ్రీనివాసరావు, ఎస్.రాఘవులు, పి.శ్రీనివాసరావు, ఎం.వీరకుమార్, సిఐలు ఏవి లీలారావు, ఆర్.వి. ఆర్.కే.చౌదరి, ఈ.నర్సింహమూర్తి, ఆర్‌ఐలు గోపాలనాయుడు, శ్రీనివాస రావు, ఆర్.రమేష్ కుమార్, డిపిఓ ఎఓ పి.శ్రీనివాసరావు, కార్యాలయ పర్యవేక్షకులు ప్రభాకరావు, ఆర్ఎస్‌ఐలు ముబారక్ అలీ, రామారావు, రామకృష్ణ, మంగలక్ష్మి, పాత్రుడు, ఇతర పోలీసు అధికారులు, హెూంగార్డు ఇన్చార్జ్ హెచ్.సి.లు డి.ఎస్.ఎస్.రాజు, కే.శ్రీనివాసరావు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

చురుగ్గా సిసి రోడ్లు డ్రైనేజీ పనులు..

పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ రామలక్ష్మి. రమణమూర్తి.

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని పాటూరు గ్రామంలో గల ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు డ్రైనేజీ పనులు చురుగ్గా సాగుతున్నాయి.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ అభివృద్ధి పథకం నిధులు సుమారు రూ.18 లక్షల వ్యయంతో నిర్మించి తలపెట్టిన ఈ పనులు గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీలో ఐదు సిసి రోడ్లుతో పాటు డ్రైనేజీ కాలువలు నిర్మాణం చేపడుతున్నారు.ఈ పనులను గ్రామ సర్పంచ్ కొట్యాడ రామలక్ష్మి, రమణ మూర్తిలు పర్యవేక్షణలో జరుగుతున్నాయి. ఈ పనులను సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ కామరాజు దగ్గరుండి చేయిస్తున్నారు.ఈ సీసీ రోడ్లు పనులు ఎస్సీ కాలనీలో ఎప్పటి నుండో వేయక చిరకాల వాంఛిగా మిగిలి పోయిందని గ్రామ సర్పంచ్ చొరవతో ఈ పనులు పూర్తి చేయడం జరిగిందని ఈ మేరకు ఎస్సీ కాలనీలో రోడ్లు డ్రైనేజీలు పూర్తయి సమస్యలు తీరాయని ఎస్సీ కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అంబేద్కర్ కు రాజాంలో టీడీపీ నేతల నివాళి

విశాలాంధ్ర-రాజాం: భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా టీడీపీ నాయకులు కోండ్రు జగదీష్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గురవాన నారాయణరావు జిటి నాయుడు, దుప్పలపూడి శ్రీనివాసరావు, టంకాల కన్నంనాయుడు ఎల్. కృష్ణమూర్తి, వంగా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర విజయనగరం
పేజి : 3
శనివారం 7, డిసెంబర్ 2024

స్వచ్ఛంద రక్తదాన శిబిరం మనకు విశేష స్పందన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయనగరం యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోట జంక్షన్ వద్ద గల విజయ బ్లడ్ బ్యాంకులో స్వచ్ఛంద రక్తదాన శిబిరముకు అపూర్వ స్పందన లభించింది.జిల్లాలో ఉన్న తల సేమియా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు, కిడ్నీ డయాలసిస్, గర్భిణీ స్త్రీలు, రక్తహీనత, క్యాన్సర్, ఎయిడ్స్ పేషెంట్లకు రక్త కొరత కారణంగా శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్.ఇల్తమాష్ తెలియజేశారు. రక్తదానం మహాదానం అని ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేస్తుందన్నారు, ఈ శిబిరంలో సుమారు 46 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది సేకరించిన రక్త నిలువలు విజయ బ్లడ్ బ్యాంక్ కి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ చైర్మన్ షేక్. ఇల్తమాష్, సభ్యులు అశోక్, సాయి, రాయల్ క్యాబ్స్ శరత్, రఘు, వినయ్ వర్మ, రఘురామరాజు, రాము, విజయదుర్గ యూత్ సొసైటీ చైర్మన్ కేశపట్నం. తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు రుణాలు

సహాయ సంచాలకులు జగదీష్

ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విభిన్న ప్రతిభావంతులకు ఉపాధి కల్పించేందుకు రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు జి వి డి జగదీష్ చెప్పారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమం ఆనంద గజపతి ఆడిటోరియంలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎడి మాట్లాడుతూ తమ శాఖ పరంగా తీసుకుంటున్న దివ్యాంగుల సంక్షేమానికి చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని, విభిన్న ప్రతిభావంతులు ఉపాధి పొందాలని కోరారు. మెప్మా పీడీ చిట్టి రాజు మాట్లాడుతూ దివ్యాంగులు అందరికీ ఆదర్శంగా ఉంటూ వివిధ రంగాల్లో రాణిస్తున్నారని చెప్పారు. వారికి శాఖా పరంగా ఇస్తున్న రుణాల గురించి తెలిపారు. దివ్యాంగులను రిసోర్స్ పర్సన్స్ గా ఉంచడం జరిగిందన్నారు.రెడ్‌క్రాస్ చైర్మన్ కెఆర్‌డి ప్రసాద్ మాట్లాడుతూ, విభిన్న ప్రతిభావంతుల్లో నాయకత్వ లక్షణాలు వెలికితీయడం, ఈ సంవత్సరం విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ థీమ్ అని పేర్కొన్నారు. మానసిక వికలాంగులను వారి వారి పనులు చేసుకునేలా తయారు చేయాలని సూచించారు. దీనిలో ప్రభుత్వ పరంగా ఉన్న సహకారంతోబాటు, ప్రైవేటు సంస్థల సహకారం ఉందని చెప్పారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు లాప్టాప్ లు, టచ్ ఫోన్లు అందజేశారు. మరియు వివిధ రంగాలకు చెందిన విభిన్న ప్రతిభావంతులకు, విభిన్న ప్రతిభావంతులకు సహాయం చేసిన వారికి సన్మానించారు.

దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 3న రాజీవ్ మైదానంలో నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అంధుల పాఠశాల ప్రిన్సిపాల్ మహేశ్వర్ రెడ్డి, ఓహెచ్ అసోసియేషన్ నాయకులు లక్ష్మణరావు, అంధ ఉద్యోగుల సంఘం నాయకులు ఉమా శంకర్, డెఫ్ అసోసియేషన్ టి సూర్యనారాయణ, నామినేటెడ్ సభ్యులు జి.లలిత తదితరులు మాట్లాడారు. వివిధ అసోసియేషన్లు, ఎన్‌జీఓలు, సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ..

గోవులకు రక్షణ కల్పించిన అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా భారతదేశంలో గోవులకు,జంతువులకు రాజ్యాంగం ద్వారా రక్షణ కల్పించిన జంతు ప్రేమికుడు డా "బి.ఆర్ అంబేద్కర్ అని ఆంధ్రప్రదేశ్ గోసంరక్షణ సమైఖ్య రాష్ట్ర అధ్యక్షులు "జీవబంధు" లోగిశ రామ కృష్ణ అన్నారు. శుక్రవారం కాలిగాట్ కాలనిలో గో సంరక్షణ సమైఖ్య కార్యాలయంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లోగిశ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో మానవ హక్కులతో పాటు జంతువులకు,గోవులకు జీవించే హక్కుహింస నుండి కాపాడుకొనే హక్కులను పొందుపరచి వాటికి పునర్జన్మ ప్రసాదించారన్నారు. వాటి వలనే ఈరోజు జంతువులు,గోవులుపై జరిగే అత్యాచారాలు,దాడులు,అక్రమ వదలుపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అంబేద్కర్ మరణం తాడిపీడిత వర్గాలకే కాక నోరులేని అమాయక మూగజీవులుకు తీర్చలేని లోటన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవిఆర్ సత్యనారాయణ,జిల్లా మహిళా అధ్యక్షురాలు చోళ్ళ రాజకుమారి, జిల్లా కార్యదర్శి చింతలపూడి రూపావతి,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు నీలాపు దేవి,జిల్లా నాయకులు విశ్వనాదపురం రవికిరణ్,రెడ్డిపల్లి రవిశంకర్,చోళ్ల సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులకు అనుహ్య స్పందన

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో శుక్రవారం నుండి ప్రారంభమైన రెవెన్యూ సదస్సులకు అనూహ్య స్పందన వచ్చింది. ఉదయము 10 గంటలకు కాగాం, అరసబలగ లో మండల ప్రత్యేక అధికారి జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ వీటి రామారావు, తాసిల్దార్ జి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు ప్రారంభించారు. ముందుగా గ్రామం పుర వీధులలో ర్యాలీ నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించిన గ్రామ సభలో మాట్లాడుతూ ప్రభుత్వము ఇచ్చిన అవకాశాన్ని రైతులందరూ ఉపయోగించుకోవాలని వారు కోరారు. రెవెన్యూ అధికారులురైతులు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు.అయితే రెండు గ్రామాలలో ఎక్కువగా మోటేషన్లు వచ్చాయని వారు తెలిపారు. కాగాంలో మోటివేషన్, కరప్షన్ 11 దరఖాస్తులు,అరసబలగలో ఐదు దరఖాస్తులు మోటేషన్లో వచ్చాయని వారు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ ఎస్ డి టి రవి కిరణ్, ఎమ్మారై ఎమ్మెస్ కే నాయుడు, వీఆర్వోలు ఎల్ గణపతి, శ్రీనివాసరావు, వీఆర్వో బృందం రాము, సుధాకర్, సర్వే బృందం, స్థానిక సర్పంచ్ మాదాసి. లక్ష్మి, జడ్పిటిసి ప్రతినిధి గర్భాపు రామారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు తేజవతి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను రైతులుసద్వినియోగం చేసుకోవాలి

ఆర్డీవో రామ్మోహన్రావు

విశాలాంధ్ర-బొబ్బిలి:రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు సమస్యల పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న రెవిన్యూ సదస్సులను సంబంధిత రైతులు సద్వినియోగం చేసుకోవా లని రెవెన్యూ డివిజనల్ అధికారి వి ఎస్ కే రామ్మోహన్రావు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలం చింతాడ గ్రామంలో తహశీల్దార్ ఎం శ్రీను అధ్యక్షతన గ్రామంలో రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. రెవెన్యూ సదస్సుకు రైతుల నుండి విశేష స్పందన లభించింది. అనేక మంది రైతులు భూ సమస్యల పై ఫిర్యాదులు చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి వి ఎస్ కే రామ్మోహన్రావు మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులో రైతుల నుండి వచ్చిన సమస్యల పైన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం శ్రీను, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామ్ కుమార్, మండల సర్వేయర్ సతీష్ కుమార్, గ్రామ రెవెన్యూ అధికారి అడపా గౌరీ శంకర్, తదితరులు

అంబేద్కర్ సేవలు ఘననీయమైనవి

విశాలాంధ్ర-శృంగవరపుకోట రూరల్ : శృంగవరపుకోట మండలం ధర్మవరం గ్రామంలో డా.బిఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి పురస్కరించుకొని గ్రామం లో అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ గాలి. సన్యాసయ్య మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. దళిత నాయకులు డోల. కేశవ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావి, అని, ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఉన్నత చదువులు చదివారని, నిమ్నజాతుల వికాసానికి తోడ్పడ్డారు అని చెప్పారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారానికె రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-రామభద్రపురం : సుదీర్ఘంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సు లు ప్రభుత్వము నిర్వహిస్తుందని విజయనగరం ఆర్డీవో కూర్మారావుబొబ్బిలి ఆర్డిఓ మోహన్ రావులు అన్నారు. శుక్రవారం జన్నివలసలో జరుగుతున్న రెవెన్యూ సదస్సును వారు పరిశీలించారు. తాసిల్దార్ సులోచనరాణికి రైతులు భూ సమస్యలపై ఇచ్చినటువంటి ఫిర్యాదులన్నీ స్వీకరించాలని ఆమెకు సూచించారు. సమస్యలన్నీ 45 రోజులలో పరిష్కారం చేయబడుతుందని వారు అన్నారు. అలాగే ఈ సదస్సులో నొ షనల్ ఖాతాకు చెందిన ఒక ఫిర్యాదు రావడం జరిగిందని అన్నారు.ఈ రెవెన్యూ సదస్సుకు సర్వేయర్లు విఆర్వోలు హాజరయ్యారు.

బాయిరెడ్డి ఫౌండేషన్ ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

250 మందికి వైద్య పరీక్షలు

ఉచిత మందుల పంపిణీ

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని కొండ గంగుపూడి ఆశ్రమ పాఠశాల ఆవరణలో విశాఖకు చెందిన బాయిరెడ్డి ఫౌండేషన్, ఫినామ్, మరియు ఓమ్ని ఆర్కే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ వైద్య శిబిరంలో మొత్తం 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా ఇందులో ఇద్దరికి నోటిక్యాన్సర్ ఉన్నట్లు గుర్తించబడగా, వారికి ఉచిత ఓపీ సేవలు అందించనున్నారు. ఈ.సీ.జీ, సాధారణ వైద్య పరీక్షల ద్వారా ముగ్గురు పిల్లలకు గుండె సమస్యలు ఉన్నట్లు గుర్తించారు.అలాగే, ఎనిమిది మందికి కంటి ముత్యంబిందు సమస్య ఉన్నట్లు నిర్ధారించడమైంది.అలాగే 180 మందికి, ముఖ్యంగా పిల్లలు, మహిళలకు, అవసరమైన మందులు పోషకాలను పంపిణీ చేశారు.ఈ మెగా వైద్య శిబిరానికి వైద్యులు బి.వి.ఆర్.ఎస్. వర్మ ఎంబీబీఎస్ డి- ఆర్థో, ఎం సి హెచ్ ఆర్థో, డాక్టర్ శివాస్ రాజు కాకర్లపూడి (పీడియాట్రిషన్) వారి వైద్య బృందం అంకితభావంతో పనిచేసి,ఈ శిబిరాన్ని విజయవంతం చేశసి. ప్రజల ఆరోగ్య అవగాహన పెంపొందించడంలోరోగులకు చికిత్సలో అవసరమైన సూచనలు సలహాలు అందించి గొప్ప సేవను అందించారు.ఈ మెగా వైద్య శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన బాయిరెడ్డి ఫౌండేషన్,ఫినామ్, మరియు ఓమ్ని ఆర్కే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి, వారి వైద్య బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు.

పల్లెటూరు నుండి ప్రపంచంలో అతి పెద్ద బ్యాంకు డైరెక్టర్‌గా ఎదిగిన కొల్లి భారతి

విశాలాంధ్ర-బాడంగి: బాడంగి మండలం వాడాడ గ్రామానికి చెందిన విశ్రాంత ఆర్మీ అధికారి కొల్లి సింహాచలం,లక్ష్మి దంపతుల కుమార్తె చిన్న గ్రామం నుండి ప్రారంభించిన వ్యక్తిగత ప్రయాణం, ప్రపంచంలో అతి పెద్ద బ్యాంకు "ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ చైనా డైరెక్టర్ స్థాయికి చేరి మన ప్రాంతానికే గర్వాంగా నిలిచింది ప్రస్తుతం అమెరికాలోని న్యూయార్క్ హెడ్ ఆఫీస్ లో విధులు నిర్వహిస్తున్నారు. ఈమె 2020లో ఐసిబిసి లో చేరి,ఆర్థిక సేవల రంగంలో తన అనుభవాన్ని ప్రదర్శిస్తూ, డేటా,ఆపరేషన్స్, రిస్క్,మరియు రెగ్యులేటరీ కాంప్లయన్స్ విభాగాల్లో కీలకమైన పాత్ర పోషించారు. ఐసిబిసి ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద బ్యాంకు కావడంతో, ఆమె పరిజ్ఞానం మరియు నైపుణ్యాలు బ్యాంకు వ్యూహాలు మరియు ఆపరేషన్స్‌లో కీలకంగా మారాయి. భారతి ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగంలో దశాబ్దానికి పైగా అనుభవాన్ని కలిగి, ఫార్చ్యూన్ 100 క్లయింట్లతో కలిసి వ్యాపార వృద్ధి, ఖర్చుల ఆదా మరియు రిస్క్ మేనేజ్‌మెంట్‌ను మెరుగుపరచే పరిష్కారాలను అందించారు.ఆమె రూపొందించిన డేటా వ్యూహాలు, ఇంటెలిజెన్స్, మరియు అనలిటిక్స్ ద్వారా సంస్థలకు వినియోగదారుల అవసరాలు తీర్చేందుకు సహాయపడింది. గతంలో ఈమె డెలాయిట్ కన్సల్టింగ్‌లో డేటా మేనేజర్‌గా, డెల్ సర్వీసెస్‌లో సాఫ్ట్‌వేర్ డెవలప్మెంట్ అడ్వైజర్‌గా,మరియు హెవ్లెట్ ప్యాకర్డ్ ఎంటర్‌ప్రైజ్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసిన ఆమె, డేటా మరియు అనలిటిక్స్ రంగంలో విశేష అనుభవాన్ని సంపాదించారు. భారతి, డ్యూక్ యూనివర్శిటీ నుండి కార్పొరేట్ స్ట్రాటజీ, వెంచర్ క్యాపిటల్, ప్రైవేట్ ఈక్విటీ మరియు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ ఎం బి.ఎ. పట్టా పొందారు. అలాగే, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ నుండి ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో అండర్‌గ్రాడ్యుయేట్ డిగ్రీను పొందారు. ఈ అద్భుతమైన ప్రస్థానంలో,ఆమె చిన్న గ్రామం నుండి ప్రపంచంలో అత్యంత ప్రాముఖ్యమైన బ్యాంకు డైరెక్టర్‌గా ఎంపికవటంతో కుటుంబ సభ్యులు కొల్లి సత్యం,రాధ,మంజుల,ఈశ్వరరావు,రెడ్డి రామచంద్రరావు, రాములు గ్రామ ప్రజలు,నాయకులు అభినందనలు తెలిపారు.

పొటూరు రెవెన్యూ సదస్సుకు 10 దరఖాస్తులు

తహసిల్దార్ జే.రాములమ్మ

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని పొటూరు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు10 దరఖాస్తులు అందాయని తహసిల్దార్ జే.రాములమ్మ తెలిపారు.శుక్రవారం నిర్వహించిన ఈ రెవెన్యూ సదసకు10దరఖాస్తులు రాగా పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు కొరకు 9 దరఖాస్తులు రాగా భువిస్తీర్ణం తప్పుగా నమోదైనందున కరెక్షన్ చేయుటకు ఒక దరఖాస్తు రెవెన్యూ సదస్సులో గ్రామస్తుల నుండి దరఖాస్తుల అంజయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ,డిప్యూటీ తహసిల్దార్ సన్యాసినాయుడు,ఆర్ ఐ రామలక్ష్మి,వీఆర్వోలు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

విశాలాంధ్ర-శృంగవరపుకోట స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్ (JKC),ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (APSSDC)ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు అనూహ్యస్పందన లభించిందని కళాశాల జేకేసి(JKC) కోఆర్డినేటర్ డాక్టర్ జి . ఈరన్న గారు తెలిపారు. ఈ జాబ్ మేళాకు ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ .కేశవరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని తెలిపారు .జెకెసి(JKC) కోఆర్డినేటర్ డాక్టర్ జి . ఈరన్న మాట్లాడుతూ విజయనగరం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 120 కు పైగా నిరుద్యోగులు హాజరయ్యారని వారిలో జాబ్ డీలర్స్ కంపెనీలో 13 మంది, మెడ్ ప్లస్ 12 మంది కన్విజినియస్ కంపెనీ 7 మంది, ఇలా మొత్తం మూడు కంపెనీలకు 42 మంది సెలెక్ట్ అయ్యారని తెలిపారు.డిస్టిక్ ప్లేస్మెంట్ ఆఫీసర్ భాస్కర రావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోని జాబ్ మేళాలను ప్రతీ నెల నిర్వహించి నిరుద్యోగ యువతీ యువతలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని వీటిని వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సెలెక్ట్ అయిన అభ్యర్థిలకు ప్రిన్సిపాల్ కేశవ రావు చేతులు మీదిగా ఆఫర్ లెటర్స్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో SEEDAP లలిత, పి కళావతి, పద్మ గారు, అధ్యాపకులు డాక్టర్ ఆర్ శ్రీలక్ష్మి , వలీఖాన్ , డి లక్ష్మణ్, కె అప్పలరాజు, డీ హైమవతి , డీ రామకృష్ణ, వీడీ శివకుమార్ కె .భాస్కం రావు, మరియు నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

. బకాయి జీతాలు, బిల్లులు తక్షణమే చెల్లించాలి

స్కూల్ ఆయాలు, మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

విశాలాంధ్ర విజయనగరం రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లకు, వాచ్మెన్ లకు , మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు 5 నుంచి 3 నెలల జీతాలు, బిల్లుల బకాయిలను తక్షణమే చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఏ జగన్మోహన్రావు, ఎస్ కే బేగం,టి లక్ష్మీ మాట్లాడుతూ నెలల తరబడి జీతాలు బిల్లులు, చెల్లించకపోతే ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. వచ్చేవి పండగ రోజులని వెంటనే జీతాలు బిల్లులు బకాయిలు చెల్లించాలని, లేదంటే డిసెంబర్ 16న కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తామని ప్రకటించారు. మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి హాజరయ్యే తల్లిదండ్రులకు ఒక్కొక్కరికి 30 రూపాయలు చొప్పున మెనూ చార్జీ ఇస్తే తప్ప బాగా వండి పెట్టలేమన్నారు. మంచి నూనె, ఉల్లి, వెల్లుల్లి, టమోటా, ఆకుకూరలు కాయకూరలు ధరలు విపరీతంగా పెరిగాయని పిల్లాడికిచ్చే తొమ్మిది రూపాయలతోనే మంచి భోజనం పెట్టమంటే సాధ్యం కాదన్నారు. గ్యాసు, వంట పాత్రలు అదనంగా అవుతాయని, ఇప్పటికే బిల్లులు రాక అప్పుల్లో ఉన్నామని, విద్యాశాఖ అధికారులు, స్కూలు యాజమాన్య కమిటీలు, ఉపాధ్యాయులు అర్థం చేసుకొని ముందస్తు పెట్టుబడి పెట్టాలని , అప్పులు చేసే మేము వండి పెట్టలేమన్నారు. కొన్ని పాఠశాలల్లో రేపటి మెనూకు అదనంగా బంగాళదుంప కూర్మా, బిర్యానీ , పులిహోర చేయమంటున్నారని వాటికి అయ్యే ఖర్చులు ముందుగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. 300 మంది కంటే తక్కువ పిల్లలు ఉంటే ఆ పాఠశాలలో ఆయాలను తగ్గించారని, మరి 325 మంది కి పైగా ఉన్న స్వామి వివేకనంద ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అదనంగా ఎందుకు ఆయాను వేయడం లేదని ప్రశ్నించారు. ప్రతి 50 మందికి ఒక ఆయాను నియమించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, ఈఎస్ఐ,పిఎఫ్ , ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో పార్వతి, ఉమా, కామేశ్వరి, శారద, మాధవి, శ్యామల ,స్వాతి, సత్య రేవతి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన నిర్వాహకుల సమస్య పరిష్కరించాలి



విశాలాంధ్ర-రామభద్రపురం: మధ్యాహ్న భోజన నిర్వహకుల సమస్యను ప్రభుత్వము తక్షణమే పరిష్కరించాలని సిఐటీయు నాయకులు బలస శ్రీను అన్నారు. శుక్రవారం మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద మధ్యాహ్నం భోజనం పథకం నిర్వాహకులతో వివిధ సమస్యలపై ధర్నా చేపట్టి విద్యాశాఖ అధికారి తిరుమల ప్రసాదరావుకు సమస్యలపై వినతి పత్రం అంద చేశారు. అనంతరం శ్రీను మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వము రోజురోజుకీ నిత్యవసర సరుకులు ధరలు పెంచడం చాలా దారుణమని అన్నారు. విద్యార్థులకు 31 పైసా మెనూ పెంచడం సమంజసం కాదని అన్నారు. నిర్వాహకులకు ఉచితంగా గ్యాస్ సిలిండర్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, వారికి ప్రమాద బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి పిల్లవాడికి 20 రూపాయలు మెనూ ఛార్జ్ ఇవ్వాలని, అలాగే నిర్వాహకులకు పదివేల రూపాయలు జీతం ప్రభుత్వం ఇవ్వాలని అన్నారు. 7న జరగనున్న పేరెంట్స్ మీటింగ్ కు వచ్చే తల్లిదండ్రులకు ఖర్చు నిమిత్తం ఒక్కొక్కరికి 30 రూపాయలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం పథకం నాయకులు చిన్నమ్మలు, సరోజినీ,, లక్ష్మి, తవుడు తదితరులు పాల్గొన్నార

హెూంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం

చీపురుపల్లి సబ్ డివిజన్ ముయిద వర్మకు బెస్ట్ అవార్డు

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో భీమవరం గ్రామానికి చెందిన ముయిద వర్మ బుదరాయవలస పోలీస్ స్టేషన్లో హెూం గార్డుగా సేవలందిస్తున్నారు .68 హెూంగార్డ్ దినోత్సవ సందర్భంగా వర్మకు చీపురుపల్లి సబ్ డివిజన్ కు బెస్ట్ అవార్డు రావడం జరిగింది. బుదరాయవలస పోలీస్ స్టేషన్ ఎస్ఐ లోకేశ్వర్ కుమార్, పోలీస్ సిబ్బంది. వర్మ కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థతో సమానంగా సేవలందించడం ఎంతో ఆనందంగా ఉందని. ఇకనుంచి మరిన్ని సేవలు చేస్తూ ప్రజలకు సేవకుడిగా ఉంటానని అన్నారు . ఈ అవార్డు రావడం ఎంతో ఆనందంగా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా అన్నారు.

రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా అర్జున మహేశ్వరరావు ఎంపిక

విశాలాంధ్ర-గంట్యాడ: మండలం బుడతనాపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు ఆర్ అర్జున మహేశ్వరరావు ఇటీవల జరిగిన రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలలో రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా ఎంపిక కాబడ్డారు. శుక్రవారం మాట్లాడుతూ క్రీడలలో అత్యంత ముఖ్యమైన క్రీడా కబడ్డీ అభివృద్ధికి నూతన క్రీడాకారులను భాగస్వాములుగా చేసి మరింతగా ప్రోత్సహించుటకు తన వంతు కృషి చేస్తానని అన్నారు తన ఎంపిక పట్ల రాష్ట్ర మంత్రివర్యులు మరియు ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కొండపల్లి శ్రీనివాసరావు కు రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ కు క్రీడాకారులకు టిడిపి కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

పట్టణ నిరాశ్రయులకు అల్పాహారం వితరణ

విశాలాంధ్ర- విజయ నగరం టౌన్ : విశాలాంధ్ర సీనియర్ జర్నలిస్ట్ మరుపల్లి ప్రతాప్ కుమార్తె మరుపల్లి హాసిని పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఉదయం ఫైర్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పట్టణ నిరాశ్రయుల భవనంలో ఉన్న వృద్ధులకు అల్పాహార పొట్లాలు, పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుట్టినరోజు, పెళ్లిరోజు తదితర వేడుకలలో నిరాశ్రయులను ఆదుకునేందుకు తమ వంతు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు బాలు తదితరులు పాల్గొన్నారు.

7న మెగా పేరెంట్, టీచర్ సమావేశాలు

విశాలాంధ్ర-మెరకముడిదాం : మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో డిసెంబర్ 7 తేదీన పేరెంట్, టీచర్స్ సమావేశాలు నిర్వహించవలెను అని ఎంఈఓ 1 చంద్రశేఖర్ అన్నారు. విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించడం. కార్య సాధన, దూరదృష్టి అలవాటు చేయడమే మెగా పేరెంట్, టీచర్స్ ముఖ్య ఉద్దేశ్యమని ఆయన అన్నారు. మునుపెన్నడు, జరగని విధంగా, వినూత్నంగా, భిన్నంగా, పండగ వాతావరణంలో ఈ సమావేశాలు నిర్వహించ బడుతుందని తెలిపారు.

నీటి సమస్య లేకుండా ముందస్తు జాగ్రత్తలు

నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య



విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : రానున్న వేసవిలో ప్రజలకు నీటి సమస్య లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. ఈ మేరకు కమిషనర్ ఆదేశాలతో ఈఈ టి.రాయల్ బాబు తన ఇంజనీరింగ్ సిబ్బందితో ముషిడిపల్లి వాటర్ వర్క్స్ వద్దకు వెళ్లి అక్కడ నెలకొన్న పరిస్థితులను గమనించారు. ముందుగా ముషిడిపల్లి వాటర్ వర్క్స్ వద్ద ఇన్ఫిల్ట్రేషన్ విధానాన్ని, గ్యాలరీలు, స్లంపు వంటి వాటిని గమనించి వాటి పనితీరు పై ఆరా తీశారు. అన్ని సక్రమంగా ఉండడంతో పంపింగ్ అవుతున్న ప్రదేశానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. అయితే అక్కడ చుట్టూ ఇసుక బస్తాలు ఉండడానికి గమనించారు. ఈ విధానం కొనసాగకుండా శాశ్వత పరిష్కార మార్గాలు చేపట్టేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించే విషయమై ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లాలని నిర్ణయించారు. ఏది ఏమైనా రానున్న వేసవి కాలంలో కాలాని కల్లా ప్రస్తుతం ఉన్న సమస్యలను అధిగమించి, అవసరమైన మరమ్మతు పనులను శాశ్వతంగా పరిష్కరించేందుకు అందరి కృషి అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి పట్టణ ప్రజలారా షాపులకు స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకించండి : సీపీఎం

విశాలాంధ్ర-బొబ్బిలి: కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ విద్యుత్ రంగంలో తీసుకువచ్చిన నూతన ఒప్పందం ఆదానితో కుదుర్చుకున్న 10,250 రూపాయలు స్మార్ట్ మీటర్ల ఒప్పందం పేద మధ్యతరగతి ప్రజలు నెత్తిన అధిక చార్జీలు వసూలు చేయడానికి స్మార్ట్ మీటర్ల వ్యాపార సంస్థలకు షాపులకు బిగిస్తున్నారని వ్యాపార వర్గాలు వ్యతిరేకించాలని కోరారు. కరెంటు చార్జీలతో పాటు అనేక ఇబ్బందులు ప్రజలు ఎదుర్కోవలసి వస్తుందని. ఈ స్మార్ట్ మీటర్లను తీవ్రంగా వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. శంకర్రావు ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ నుండి 9414 కోట్లు భారం వేయడానికి సిద్ధమయ్యారు. ఆదాని వద్ద ముడుపులు తీసుకుని ప్రజలపై భారాలు వేసే ఈ దుర్మార్గమైన విధానాలను ప్రజలు వ్యతిరేకించి మతోన్మాద బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ కి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.రేపు పట్టణ పౌరు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లు, కరెంటు చార్జీల పెంపు, ఆదాని తప్పుడు ఒప్పందం పైన రౌండ్ టేబుల్ సమావేశం బృందావనం ఫంక్షన్ హాల్ లో రామ టాకీస్ సెంటర్ వద్ద జరుగుతోందని. ఈ సమావేశంకం కార్మిక, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

డ్రాఫ్ బాక్సులు ఏర్పాటు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ , ఐపీఎస్ ఆదేశాల మేరకుమాదకద్రవ్యాల వినియోగం, రవాణా వంటి వలన జరిగే నష్టపరిహారం, నమోదు చేయబడే కేసులు, వాటి శిక్షలు తదితర అంశాల గురించి వివరిస్తూ సంకల్పం పోస్టర్స్ ను, గంజాయి వాడకం, రవాణా వివరాలు తెలియ పరచడానికి డ్రాప్ బాక్స్ లను ఆర్టీసీ కాంప్లెక్స్ , రైల్వే స్టేషను, మహారాజా ఆసుపత్రి తదితర ప్రాంతాలలో శుక్రవారం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ డ్రాప్ బాక్స్ లను వారానికి ఒకసారి చెక్ చేసి అందులో ఇచ్చిన వివరాలను గోప్యత గా ఉంచుతామన్నారు. గంజాయి అక్రమ రవాణా గురించి పూర్తిస్థాయి వివరాలను సేకరించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు.అంతేకాక ఈ డ్రాప్ బాక్స్ లను ముఖ్యమైన కూడళ్ళు వద్ద, కాలేజీల వద్ద ఏర్పాటు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై నరేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భూదేవి పేటలో అవగాహన కల్పించిన ఎస్సై

విశాలాంధ్ర గజపతినగరం: మండలంలోని భూదేవి పేట గ్రామంలో కే లక్ష్మణ రావు గురువారం గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల వినియోగంపై కలిగే అనర్థాలు పై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు అదే విధంగా గ్రామాల్లో ఎవరైనా మాదక ద్రవ్యాలు అమ్మకాలు జరిపితే పోలీస్ స్టేషన్కు తెలియపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు పనులు పరిశీలించిన నోడల్ అధికారిణి

విశాలాంధ్ర-రాజాం: రాజాం మండలం మొగిలివలస గ్రామంలో 6 లక్షల రూపాయల ఉ పాధి పథకం నిధులతో నిర్మాణంలో ఉన్న సిసి రోడ్డును మండల ప్రత్యేకాధికారిణి, మత్స్యశాఖ డిడి నిర్మలాకుమారి పరిశీలించారు. ఆమెతోపాటు ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎపిఓ సాయిరాం, ఏఈ ప్రభాకర్ రవి ఉన్నారు.

మధ్యవర్తిత్వం ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం పై ట్రైనింగ్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: న్యాయవాదులు అందరికీ మధ్యవర్తిత్వం మరియు ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం అంశాలకు సంబంధించి న్యాయవాదులందరికీ సెన్సిటైజేషన్ ప్రోగ్రాం మరియు ట్రైనింగ్ ప్రోగ్రామ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి సాయి కళ్యాణ్ చక్రవర్తి, మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి టీవీ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం బార్ అసోసియేషన్ న్యాయవాదులకు నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున న్యాయవాదులు పాల్గొన్నారు.